వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
బుధవారం 22 జనవరి 2025

## విశాఖ ఉక్కు - ఆంధ్రుల హక్కు

మదనపల్లె, జనవరి 21 ప్రభాతవార్త :



విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అన్న నినాదాన్ని నిజం చేసిన ఘనత ముఖ్యమంత్రి నార చంద్రబాబునాయుడకే దక్కుతుందని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా అన్నారు. మంగళవారం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలనో ఆయన మాట్లాడుతూ వైసిపి ఐదళ్ళ పాలనలో విశాఖ ఉక్కు అమ్మకానికే ఉంచి మంత్రివర్గ ఆమోదం కూడా తెలిపారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన ఏడు నెలలకే రూ.11404కోట్లు విశాఖ అభివృద్ధికి నిధులు తీసుకొచ్చి, పదివేల మంది కార్మికులు ఉన్న విశాఖ ఉక్కును ఆదుకొన్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాన్‌లకే దక్కుతుందన్నారు. ఈ సమావేశంలో టౌన్‌బ్యాంకు ఛైర్మెన్ నాదేళ్ళ విద్యాసాగర్, నవీన్‌చౌదరి, కత్తి లక్ష్మన్న, గురుయాదవ్, జేసిబి వేణు, మధు, షంషీర్, విజయమ్మ, మల్లప్ప, నాగమణి, శ్యామలమ్మ, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## అరుణాచలానికి ప్రత్యేక బస్సులు ఏర్పాటు

బద్వేలు అర్బన్, జనవరి 21 , ప్రభాతవార్త :

పౌర్ణమిని పురస్కరించుకుని ఫిబ్రవరి 11వ తేది బద్వేలు డిపో నుంచి అరుణాచలానికి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయనున్నట్లు డిపోమేనేజర్ నిరంజన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆ రోజు మధ్యాహ్నం 2.గంటలకు బద్వేలు బస్సు స్టేషన్ నుంచి కడప మీదుగా అరుణాచలం చేరుకుంటుందన్నారు. అనంతరం 12వ తేది తిరుగు ప్రయాణం ఉంటుందని ఆరోజు సాయంత్రం 6 గంటలకు బద్వేలుకు ప్రయాణీకులను చేరవేస్తామని ఈ అవకాశానికి డిపో పరిధిలోని బద్వేలు, పోరుమామిళ్ల, కలసపాడు, కాశినాయన, బి.కోడూరు మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఇందుకోసం నూతన అల్ట్రాడీలక్స్ బస్సును ఏర్పాటు చేస్తామనిరిజర్వేషన్‌తో బద్వేలు నుంచి రూ.1,150లు, కడప నుంచి 1,050లు ఛార్జీలు చెల్లించాలన్నారు. వివరాలకు 9959225779, 7382867104, 800816906 నంబర్లను సం ప్రదించాలన్నారు.

# భూసేకరణ పనులు పూర్తి చేయండి

కడప జనవరి 21: ప్రభాతవార్త

జిల్లాలో జాతీయ రహదారులకు సంబంధించి భూసేకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. మంగళవారం అమరావతి నుండి జాతీయ రహదారి భూసేకరణ పురోగతి పనులపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చీఫ్ సెక్రెటరీ కావేటి విజయానంద్ అన్ని జిల్లాల కలెక్టర్లతో వర్చువల్ విధానంలో సమీక్షించారు. ఈ కార్యక్రమానికి స్థానిక కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు నుండి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి తోపాటు జాయింట్ కలెక్టర్ అదితి సింగ్, డిఎఫ్ఓ వినీత్ కుమార్, రెవెన్యూ, జాతీయ రహదారి అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా విసి ద్వారా రాష్ట్ర చీఫ్ సెక్రెటరీ కావేటి విజయానంద్ మాట్లాడుతూ జాతీయ రహదారి భూసేకరణకు సంబంధించి జిల్లాల్లో పెండింగ్ లో ఉన్న సమస్యలన్నిటిని ప్రాధాన్యత క్రమంలో త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్లకు సూచించారు. సిఎస్ విసి ముగిసిన అనంతరం జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జాతీయ రహదారులు నిర్మాణంకు ఎంతో ప్రాదాన్యతనిస్తున్న దృష్ట్యా జిల్లాలో నిర్మితమవుతున్న పలు ప్రాజెక్టుల జాతీయ రహదారుల భూసేకరణకు సంబంధించి అవరోధాలను అధికమించి పనులు వేగవంతం చేయాలన్నారు. దీనికి సంబంధించి రెవిన్యూ డివిజనల్ అధికారులు, తహశీల్దార్లు, జాతీయ రహదారుల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. జాతీయ రహదారి భూసేకరణ పనుల త్వరితగతిన పూర్తవడానికి ప్రత్యేక బృందాలుగా ఏర్పడి కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకొని పూర్తి చేయాలన్నారు. జాతీయ రహదారి భూసేకరణ పెండింగ్ పనులు సంబంధిత



ఆర్డీఓ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. టైటిల్ వివాదాలు, రెవిన్యూ భూ వివాదాలకు సంబంధించి ఓపెన్ ఫోరం ఏర్పాటు చేసి గ్రామాల వారిగా ప్రజలతో మాట్లాలి భూ సమస్యలను పరిష్కరించాలన్నారు. భూ సేకరణ చట్టం, పెండింగ్ ఆర్ ఆర్ సమస్యలపై అధికారులకు జిల్లా కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఫిబ్రవరి చివరి నాటికల్లా భూసేకరణ పనులు అన్నింటిని పూర్తి చేస్తామని చీఫ్ సెక్రటరీకి జిల్లా కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ విశ్వేశ్వర నాయుడు నేషనల్ హైవేస్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకటపతి, ఎన్‌హెచ్ ఏఐ ప్రాజెక్ట్ డైరెక్టర్ అశోక్ కుమార్, ఆర్అండ్‌బి ఈఈ నేషనల్ హైవేస్ విజయ్ భాస్కర్‌రెడ్డి, పులివెందుల ఆర్టీవో చెన్నయ్య, జమ్మలమడుగు ఆర్డిఓ సాయి శ్రీ, బద్వేల్ ఆర్డిఓ చంద్రమోహన్, కలెక్టరేట్ సెక్షన్ అధికారులు, తదితర అధికారులు, పాల్గొన్నారు.

### జిల్లాలో ఎంఎస్ఎంఈల

## సర్వే పటిష్టంగా నిర్వహించాలి

ప్రతి ఎంఎస్ఎంఈ ఉద్యం రిజిస్ట్రేషన్‌లో నమోదు కావాలి

జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి



రాయచోటి జనవరి 21 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో ఎంఎస్ఎంఈ ల సర్వేను పటిష్టంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం రాయచోటి కలెక్టరేట్ నందలి మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ఎంఎస్ఎంఈల సర్వే అంశంపై జిల్లా పరిశ్రమల శాఖ, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలతో కలెక్టరు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు జిల్లాలో సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల (ఎంఎస్ఎంఈ) సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా ఎంఎస్ఎంఈ సర్వే 2024 ను రాష్ట్ర ప్రభుత్వం తిరిగి ప్రారంభించడం జరిగిందని, అందువల్ల అన్ని పరిశ్రమలు, సేవా రంగాలు, వ్యాపార సంస్థలు "ఉద్యం" రిజిస్ట్రేషన్ లో నమోదు కావాలని తెలిపారు. ముఖ్యంగా క్షేత్రస్థాయిలో సర్వేలో భాగంగా డివిజన్ స్థాయిలోని ట్రేడ్ అసోసియేషన్లను భాగస్వామ్యం చేసి అవగాహన సమావేశాలు నిర్వహించాలన్నారు. ఈ విషయంలో ఏవైనా సందేహాలు ఉంటే వాటిని నివృత్తి చేసుకునేందుకు పరిశ్రమల శాఖ అధికారులు మరియు కమర్షియల్ టాక్స్ శాఖతో సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు. పోటీతత్వ పారిశ్రామిక ఆర్థిక వ్యవస్థను పెంపొందించడానికి ఈ సర్వే ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం పరిశ్రమ అవసరాలపై స్పష్టమైన అవగాహన పొందడానికి ఎంఎస్ఎంఈ యూనిట్లలో సాంకేతిక ఉత్పత్తి మరియు నిర్వహణ నైపుణ్యాలలో గలకారణాలను గుర్తించడానికి ఈ సర్వే ప్రక్రియను లక్ష్యంగా పెట్టుకున్నదని కలెక్టర్ తెలిపారు. వ్యాపార కార్యకలాపాల అన్ని వివరాలు సర్వే యాప్లో పొందుపరచడం వల్ల దేశ, రాష్ట్ర ఆర్థికాభివృద్ధిని తెలుసుకొనుటకు అవకాశం ఉంటుందన్నారు. ముఖ్యంగా సచివాలయాల పరిధిలోని సిబ్బంది అందరూ ఎంఎస్ఎఈ సర్వేలో పాల్గొనుటకు ప్రత్యేక చొరవ చూపాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం మండలాల వారీగా ప్రగతిని కలెక్టర్ సమీక్షించారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ అధికారి కృష్ణారావు, జి ఎస్ డబ్ల్యూ ఎస్ అధికారి లక్ష్మీపతి, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓలు తదితరులు పాల్గొన్నారు.

### నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడమే

## ఉల్లాస్ కార్యక్రమ లక్ష్యం

జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి



రాయచోటి, జనవరి 21ప్రభాత వార్త

నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడమే ఉల్లాస్ కార్యక్రమ లక్ష్యం అని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం రాయచోటి కలెక్టరేట్లోని తన చాంబర్లో అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, వయోజన విద్య శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉల్లాస్ కార్యక్రమానికి సంబంధించిన అక్షర వెలుగులు, మార్గదర్శిని లు, వాల్ స్టిక్కర్ క్యాలెండర్లు అటెండెన్స్ రిజిస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ మండల జిల్లా స్థాయి అధికారులు సమన్వయంతో పనిచేసి నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్ది అన్నమయ్య జిల్లాలో 100 శాతం అక్షరాస్యత సాధించి రాష్ట్రంలో ఒక రోల్ మోడల్ గా నిలవాలని కోరారు. ఈ సందర్భంగా వయోజన విద్య శాఖ డిప్యూటీ డైరెక్టర్ వెంకటసుబ్బారెడ్డి , రాయచోటిలోని డైట్ నందు అన్నమయ్య జిల్లాలోని ఎంపీడీవోలు మరియు ఏపీఎంలకు ఉల్లాస్ కార్యక్రమం పైన జిల్లాస్థాయి ఒకరోజు శిక్షణా కార్యక్రమం జరిగిందని, జిల్లాలో అభ్యాసకులుగా నమోదైన 13,767 మందిని అక్షరాసులుగా చేయడమే లక్ష్యంగా ఎంపీడీవోలు ఏపీఎంలు శిక్షణ పొందారని జిల్లా కలెక్టర్కు వివరించారు. ఈ కార్యక్రమము గతంలో లాగా కాకుండా టిసిఎస్ వారి ఆధ్వర్యంలో 45 వీడియోల ద్వారా అభ్యాసకులకు రోజు ఒక గంటసేపు క్లాసులు జరుగుతాయని, వారికి ఉదాహరణలతో సహా చాలా ప్రాక్టికల్ గా విద్యను నేర్పించడం జరుగుతుందని ముఖ్యంగా ఫంక్షనల్ లిటరసీ, డిజిటల్ లిటరసీ మరియు ఫైనాన్షియల్ లిటరసీ లు కూడా అభ్యాసకులకు నేర్పించడం జరుగుతుందని కలెక్టర్కు వివరించారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా వయోజన విద్య డిప్యూటీ డైరెక్టర్ ఇంచార్జ్ మల్లు వెంకటసుబ్బారెడ్డి ఆ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రాణాలు ముంచే మంచు

- వేగం తగ్గించి వాహనాలు నడపడమే సురక్షితం



పీలేరు, జనవరి 21 ప్రభాతవార్తః

సంక్రాంతి సెలవులు ముగిశాయి. ఉద్యోగ వ్యాపార రీత్యా హైదరాబాదు, చెన్నై, బెంగుళూరు, విశాఖపట్నంలో స్థిరపడిన వారు తిరుగు ప్రయాణం అవుతున్నారు. వీరిలో ఎక్కువగా సాఫ్టువేర్ ఇంజినీర్లు, ఉద్యోగస్తులు, వ్యాపారస్తులు ఉన్నారు. వీరు తిరుగు ప్రయాణంలో తగు జాగ్రత్తలు పాటిస్తేనే గమ్యాస్థానాలకు చేరుకునే అవకాశం ఉంటుంది. వాతావరణంలో చోటుచేసుకునే మార్పులు కారణంగా దట్టంగా కురుస్తున్న పొగమంచు జాతీయ. రాష్ట్ర రహదారుల్లో ప్రమాదకరమైన మలుపుల రూపంలో ప్రమాదాలు పొంచి ఉన్నాయి. అధిక వేగంతో వాహనాలు నడిపితే ప్రమాదాలను కోరి కొని తెచ్చుకున్నట్టే పరిమితవేగంతో జాగ్రత్తలు పాటిస్తూ గమ్యస్థానాలు చేరుకోవడమే సురక్షితం.

### -పీలేరు కేంద్రంగా నాలుగు జాతీయ ప్రధాన రహదారులుః

పీలేరు కేంద్రంగా చెన్నై- హైదరాబాదు, బెంగుళూరు- విజయవాడ జాతీయ రహదారులు వెలుతున్నాయి. ప్రస్తుతం బళ్లారి- నాయుడుపేట జాతీయ రహదారి ఆరు వరుసలవిస్తరణ పనులు జరుగుతున్నాయి. ఈమార్గంలో వాహనాలను జాగ్రత్తగా నడపాల్సి ఉంది. అధిక వేగంతో వెళితే వాహనాలు అదుపుతప్పి స్పీడు బ్రేకర్లు, గుంతలు, కాలువలలోకి వాహనాలు దూసుకెల్లే ప్రమాదం పొంచి ఉంది. పొగమంచు దట్టంగా కురుస్తున్నందున, తెల్లవారుజామున ప్రయాణాలు పెట్టుకోవడం మంచిది కాదని , రహదారి భద్రతా నిపుణులుసూచిస్తున్నారు. చెన్నై-హైదరాబాదు జాతీయ రహదారిపై భారీస్థాయిలో వాణిజ్యవాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. వీటికి తోడు ఈపట్టణాల్లో ఉద్యోగ వ్యాపార రీత్యా స్థిరపడిన వారు అధికంగా ఉన్నారు. వీరు తిరుగు ప్రయాణంలో అత్యంత జాగ్రత్తలు పాటించాల్సి ఉంది. ఏమాత్రం ఏమరుపాటుకు గురైన ప్రమాదాల బారినపడి ప్రాణ నష్టం జరిగే ప్రమాదముంది.

### అప్రమత్తత అవసరంః



పీలేరు కేంద్రంగా నాలుగు ప్రధాన మెట్రోనగరాలకు ప్రయాణాలు సాగిస్తుంటారు. ఈమార్గాల్లో భారీ, వాణిజ్య వాహనాలు ఇతర ప్రయివేటు వాహనాలు, కార్లు, ఆర్టీసీ బస్సులుప్రయివేటు ట్రావెల్సు రాకపోకలు సాగిస్తుంటాయి. ప్రమాదకర మలుపుల వద్ద రేడియం స్టిక్కర్లు, హెచ్చరిక బోర్డులను వాహనదారులు గుర్తించాల్సి ఉంది. దట్టంగా కురుస్తున్న పొగమంచు కారణంగా ఎదురుగా వచ్చే వాహనాలు సైతం కనపడని పరిస్థితి నెలకొని ఉంది. ఈ క్రమంలో వాహనదారులు అత్యంత అప్రమత్తంగా వ్యవహరించి గమ్యస్థానాలకు చేరుకోవాల్సిన అవసరం ఉంది.

- విజయకుమారి, ఎం.వి.ఐ , పీలేరు

## దొంగగా పశువులను తరలిస్తున్న లారీ పట్టివేత



సుండుపల్లి, జనవరి21,ప్రభాతవార్త:

మండలంలోని విశ్వహిందూ పరిషత్ భారతీయ జనతా పార్టీ నాయకులు మండల ప్రజల సమాచారం మేరకు ఎస్ ఐ శ్రీనివాసులు పశువులను తరలిస్తున్న పశువుల లోడుతో ఉన్న లారీని స్వాధీనం చేసు కోన్నారు. ఎస్సై శ్రీనివాసులు లారీ డ్రైవర్ ను విచారించగా పశువులను వ్యాపారాలు నిమిత్తం వినుకొండ నుంచి కలికిరి అక్రమార్గంలో తరలించే ప్రయత్నం చేశామన్నారని తెలియజేసాడు లారీలో 9 ఎద్దులు, 19 ఏనుములు ఉన్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పోలీసులు కేసు నమోదు చేశారు. అక్రమంగా తరలిస్తున్న లారీని పశువులను కోర్టు ఇచ్చే తీర్పు ఆధారంగా పశుపోషణ కేంద్రాలకు తరలిస్తామన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అకస్మిక తనిఖీ చేసిన జోనల్ మలేరియా అధికారి డాక్టర్ లక్ష్మణ్ నాయక్

సంబేపల్లి జనవరి 21 ప్రభాతవార్త..

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మలేరియా అధికారి డాక్టర్ లక్ష్మణ్ నాయక్ జాయింట్ డైరెక్టర్ త్యాగరాజ్ మంగళవారం ఆకస్మిక తనిఖీ చేసిఆసుపత్రిలోనే రికార్డులను ల్యాబ్ రికార్డులను పరిశీలించారు అక్కడ ఉన్న సిబ్బందికి పలు సలహా సూచనలు తెలియజేశారు మలేరియా డెంగ్యూ జ్వరాలపై అప్రమత్తంగా తెలియజేశారు. అనంతరం మండల పరిధిలోనే ప్రకాష్ నగర్ కాలనీ యందు జరుగుతున్న ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం 104 సేవలను ఆయన తనిఖీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో ప్రభలవే మలేరియా డెంగ్యూ జ్వరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు గ్రామాలలో నీటి నిలువలు లేకుండా లార్వాలు అభివృద్ధి చెందకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రతి శుక్రవారం డ్రైడే ఫ్రైడే పాటించాలని ప్రతి ఒక్కరూ దోమతెరలు వాడాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో సంబేపల్లి వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్ రెడ్డి సబ్ యూనిట్ అధికారులు వై ప్రసాద్ యాదవ్ ఎం జయరామయ్య నిత్యపూజయ్య హెల్త్ అసిస్టెంట్ రవిశంకర్ ఏఎన్ఎంలో ఆశా వర్కర్లు 104 సిబ్బంది పాల్గొన్నారు



## ఘనంగా త్యాగరాజస్వామి గ్రామోత్సవం



ప్రొద్దుటూరు అర్బన్, జనవరి 21, ప్రభాతవార్త :

నాయీబ్రాహ్మణుల ఆధ్వర్యంలో మంగవారం త్యాగరాజస్వామి ఆరాధనా ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. త్యాగరాజస్వామి చిత్రపటానికి విశేష పూజా కార్యక్రమాలను నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించి రథంపై స్వామివారి చిత్రపటాన్ని కొలువుదీర్చి పురవీధుల్లో వైభవంగా ఊరేగించారు. మంగళవాయిద్యాలు, బాణ సంచా పేళుల్ల మధ్య అట్టహాసంగా ఈ వేడుకలను నిర్వహించారు. దారివెంబడి భక్తులు కొబ్బరి కాయలు కొట్టారు. నిర్వాహకులు ప్రసాదాన్ని పంపిణీ చేశారు. గత రెండేఏళ్లుగా త్యాగరాజ స్వామి ఆరాధనా ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు నాయీబ్రాహ్మణులు తెలిపారు. కార్యక్రమంలో పట్టణంతో పాటు పరిసర గ్రామాలకు చెందిన నాయీబ్రాహ్మణ సంఘం నాయిబ్రాహ్మణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## చిత్రాల జెస్సీకి అభినందనల వెల్లువ

బ్రహ్మంగారి మఠం జనవరి 21 ప్రభాతవార్తః

అంతర్జాతీయ జంప్ రోప్ క్రీడల్లో బంగారు పతకం సాధించి స్వగ్రామం కు వచ్చిన జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థిని జెస్సికి ఉపాధ్యాయులు అభినందన వెల్లువలు వెల్లువెత్తాయి .మహారాష్ట్రలోని నాందేడ్ లో జరిగిన ఇండోనేషియా జంప్ రోప్ చాంపియన్ షిప్ 2025 క్రీడలకు ఎంపికై జాతీయ స్థాయి క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి బంగారు పతకాన్ని సాధించినందుకుగాను తెలుగు అధ్యాపకులు లెక్కల కొండారెడ్డి ప్రధానోపాధ్యాయురాలు ఎన్ నిర్మలాదేవి సహచర అధ్యాపకులతో కలిసి ఐదు రోడ్ల కూడలి నుండి జెస్సి తో కలిసి ర్యాలీగా తమ పాఠశాలకు చేరుకొని ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు మొదటగా స్థానిక పోలీస్ శాఖ వారు ఏఎస్ఐ గుర్రప్ప యాదవ్ తమ సిబ్బందితో కలిసి శాలవతో సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు చెన్నుపల్లి సుబ్బారెడ్డి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఎస్ఆర్ శ్రీనివాసులురెడ్డి టిడిపి మండల నాయకులు సాంబశివారెడ్డి పూజ శివయ్య యాదవ్ లు జెస్సీ నీ ఘనంగా సన్మానించారు. మండల తెదేపా నాయకుడు ఎస్ఆర్ శ్రీనివాసులురెడ్డి తన వంతు సహకారంగా 20 వేల రూపాయ లు నాయకులు సాంబశివారెడ్డి 5వేల రూపాయల నగదును జెస్సికి అందజేశారు ఇంతటి విజయం సాధించిన క్రీడాకారిణి జెస్సి విజయానికి కారణమైన పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయురాలు పుష్పలత ను పలువురు అభినందించారు ఈ కార్యక్రమంలో మండల విద్యా శాఖ అధికారి పుల్లయ్య, పాఠశాల ఉపాధ్యాయులు బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## మాజీ సైనిక సంక్షేమానికి కృషి : రజాక్

మదనపల్లె, జనవరి 21 ప్రభాతవార్త :



మాజీ సైనికుల సంక్షేమానికి ప్రభుత్వం పలు పథకాలను అమలు చేస్తోందని కడపజిల్లా సైనికసంక్షేమ అధికారి రజాక్ తెలిపారు. మంగళవారం పట్టణంలోని ఎంపిడిఓ కార్యాలయంలో డివిజన్ మాజీ సైనికుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తగా రిటైర్డు అయిన మాజీ సైనికులకు ఐడెంటికార్డులు జారీ చేయడం జరుగుతుందని, మాజీ సైనికులు మృతి చెందితే వారి భార్యలకు ఐడెంటికార్డులు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఉమ్మడి చిత్తూరుజిల్లా ద్వారా జారీ అయిన ఐడెంటీకార్డులను బదిలీ చేసి అన్నమయ్యజిల్లా చిరునామాతో ఈ కార్డులు మంజూరు చేస్తామని తెలిపారు. మాజీ సైనికులు మరణిస్తే అంత్యక్రియలకు ఆర్థికసాయం అందజేయడం జరుగుతుందన్నారు. సర్వీసు పెన్షన్ మీద రుణం ఎలా మంజూరు చేయించుకోవాలో తెలిపారు. ఈ సమావేశంలో డివిజన్ అధ్యక్షులు కంచెర్ల శ్రీనివాసులునాయుడు, వైస్ ప్రెసిడెంట్ లక్ష్మినారాయణ, సుబ్బరాయుడు, భీమారెడ్డి, పివి.రెడ్డి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## నేడు దివ్యాంగుల పింఛన్లపై విచారణ

**దువ్వూరు, జనవరి 21, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని 15గ్రామ సచివాలయాల పరిధిలో మంచాలకు పరిమితమైన 23మంది దివ్యాంగుల పింఛన్లపై బుధవారం రిమ్స్ వైద్య బృందం తనిఖీలు చేసి విచారణ చేయడం జరుగుతుందని ఎంపీ డీఓ రామకృష్ణ తెలిపారు. ఎక్కువగా దువ్వూరు, గుడిపాడు, కానగూ దురు గ్రామాలలో ఈ పింఛన్లు ఉన్నాయని వీరికి ఒక్కొక్కరికి నెలకు 15వేల రూపాయలు పింఛన్ అందజేస్తున్నారన్నారు. ప్రభుత్వానికి ఈ పింఛన్లపై పలు అనుమానాలు ఉండటంతో వైద్య బృందం, సచివాల య ఉద్యోగస్థులు కలిసి సమిష్టిగా విచారణ జరిపిస్తారన్నారు. దివ్యాం గుల ఇంటికి వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితి, నడుస్తున్నారా లేదా ఇతర వివరాలను సేకరించి ప్రభుత్వానికి నివేదిక అందజేస్తారన్నారు. ఒకవేళ పింఛన్ దారుడు ఇంటివద్ద లేకపోతే పింఛన్ నిలిపివేస్తారని తెలిపారు.

## 24న డీలర్లకు వ్రాత పరీక్ష

**దువ్వూరు, జనవరి 21, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని 18చౌక దుకాణాలకు ఇటీవల ధరఖాస్తులు స్వీకరించారని వారికి ఈనెల 24వ తేదిన వ్రాత పరీక్ష నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ ఇక్బాల్ బాష తెలిపారు. ధరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఈనెల 24వ తేదిన జమ్మలమడుగులోని ప్రభుత్వ బాలికల కళాశాల యందు పరీక్ష నిర్వహిస్తారని, అక్కడికి వెళ్లి వ్రాతపరీక్ష రాయాలని తెలిపారు. తుది ఎంపిక వ్రాతపరీక్ష ఆధారంగా ఉంటుందని పేర్కొన్నారు. ధరఖాస్తు చేసుకున్న వారందరూ 24వ తేదీన పరీక్ష రాయాలని తెలిపారు.

## ఉరుసు మహోత్సవం

**సిద్దవటం, జనవరి 21, ప్రభాతవార్త:**

సిద్దవటంలోని బత్తేరు కట్ట వద్ద వెలసిన శ్రీశ్రీశ్రీ హజరత్ మస్తుమియ్యా వలీ దర్గాలో ఉరుసు మహోత్సవాన్ని మంగళవారం రాత్రి నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు. ఉరుసు మహోత్సవం సందర్భంగా నిర్వాహకులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించగా మత సామరస్యంగా భక్తులు దర్గా వద్దకు విచ్చేసి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పుట్టిన లేగ దూడల ప్రదర్శన

**గోపవరం, జనవరి 21 , ప్రభాతవార్త :**

మండలంలోని రాచాయపేటలో రాష్ట్రీయ గోకుల్ మిషన్ ఏపీ పశు సంవర్ధక శాఖ, పశుగణాభివృద్ధి శాఖల ఆధ్వర్యంలో మంగళవారం కృత్రిమ గర్భదారణ ద్వారా పుట్టిన లేగదూడల ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు.ఇందులో భాగంగా ఆరోగ్యంగా ఉన్న లేగదూడలకు మొదటి, ద్వితీయ,తృతీయ బహుమతులను అందజేశారు. అనంతరండాక్టర్ శారదమ్మ మాట్లాడుతూ పశువులలో ఎదకు రావడానికి, ఎద లక్షణాలు వాటి ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం ఉప సంచాలకులు డాక్టర్ రమణయ్య పలు అంశాలపై రైతులకు వివరించారు. అలాగే పశువులలో మేలైన యాజమాన్య పద్ధతులు ఏడాదికి ఒక దూడ ప్రాముఖ్యతను తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ నాగభూషణం, శివరామిరెడ్డి, డాక్టర్ శరత్ తదితర సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక ట్రాక్టర్లు పట్టివేత



**సిద్దవటం, జనవరి 21, ప్రభాతవార్త:**

పెన్నానదిలో ఎటువంటి ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక అక్రమ రవాణా జరుపుతున్న ట్రాక్టర్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. టక్కోలు పెన్నానది నుంచి ఎటువంటి ప్రభుత్వ అనుమతి లేకుండా కడపకు తరలిస్తున్న 3 ఇసుక ట్రాక్టర్ల వాహనాలను బండి కనుమ వద్ద పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సిద్దవటం మండలంలోని టక్కోలు మంగళవారిపల్లి గ్రామాలకు చెందిన ట్రాక్టర్ల యజమానులు పెన్నానది నుంచి ఎటువంటి అనుమతి లేకుండా ఇసుక తరలిస్తుండగా ఒంటిమిట్ట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బాబు ఉత్తర్వుల ప్రకారం ఇన్‌ఛార్జి మండల ఎస్సై శివప్రసాద్ ఆదేశాలతో అక్రమంగా కడపకు తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఏఎస్సై సుబ్బరామచంద్ర మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాలతో మాకు రాబడిన సమాచారం మేరకు అక్రమంగా ఇసుకను కడపకు తరలిస్తున్న వాహనాలను అదుపులోకి తీసుకొని విచారించి అపరాధ రుసుము విధించి స్థానిక ఇన్‌ఛార్జి తహసీల్దార్ మాధవీలతకు అప్పగించామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ ప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు.

## వేంపల్లి ఆర్టీసీ బస్టాండు ను ప్రారంభించాలి

**వేంపల్లి జనవరి 21, ప్రభాతవార్త :**

వేంపల్లి ఆర్టీసీ బస్టాండును వెంటనే ప్రారంభించాలని రాజ్య సభ మాజీ సభ్యులు, ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ తులసి రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బస్టాండును మంగళవారం ఆయన పరిశీలించారు. వేంపల్లి, చక్రాయపేట, వేముల, పెండ్లిమర్రి, వీరపునాయుని పల్లి మండలాలకు వేంపల్లి కూడలిగా ఉందన్నారు., వేంపల్లి బస్టాండు నిరంతరం ప్రయాణికులతో రద్దీగా ఉంటుందన్నారు. రూ. 2. 30కోట్ల ఖర్చుతో ఆర్టీసీ బస్టాండ్ సర్వాంగ సుందరంగా తయారయిందని, పూర్తి అయిపోయి 3 నెలలు కావస్తున్నా ఇంకా ప్రారంభోత్సవానికి నోచుకోలేదన్నారు. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. దీనిని వెంటనే ప్రారంభించి ప్రయాణికులకు అందుబాటులోకి తేవాలని తులసి రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ నాయకులు అమర్‌నాథ్‌రెడ్డి, ఉత్తన్న, రమణ, నాగరాజు వున్నారు.

## ఎస్సీ వర్గీకరణ రద్దు చేయాలని వినతి

**నిమ్మనపల్లె, జనవరి 20 ప్రభాతవార్త :**

ఢిల్లీనుంచి విచ్చేసిన కమీషనర్ రాజీవ్‌రంగరాజుమిత్రకు ఉమ్మడి చిత్తూరుజిల్లాలో మంగళవారం జరిగిన సమావేశంకు నిమ్మనపల్లె నుంచి వందమంది మాలలు వెళ్ళి ఓ వినతిపత్రం అందజేశారు.ఆ వినతిపత్రంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు జస్టీస్ చంద్రా వెనక్కి తీసుకోవాలని ఈ తీర్పు రాజ్యాంగ విరుద్ధమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాలల మండల అధ్యక్షులు వీరజాల మాణిక్యం, గౌరవ అధ్యక్షులు ఎర్రయ్య, ఉపాధ్యక్షులు శ్రీరాములు, సెక్రటరీ సుధాకర్, నాయకులు నవీన్, సురేంద్ర,చంద్రా, విజయకుమాం పాల్గొన్నారు.

## వరిలో సస్యరక్షణ చర్యలు తీసుకోండి

**వీరపునాయునిపల్లి జనవరి 21, ప్రభాతవార్త :**

వరి, వేరుసెనగ పంటలలో సస్య రక్షణ చర్యలు తీసుకోవాలని కమలాపురం సహాయ వ్యవసాయ సంచాలకులు నరసింహారెడ్డి సూచించారు. మంగళవారం ఎన్.పాలగిరి, తంగేడుపల్లి గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమలాపురం సహాయ వ్యవసాయ సంచాలకులు నరసింహారెడ్డి మాట్లాడుతూ వరి పంట సాగు చేసే పొలాలలో జింక్ లోపం అధికంగా ఉందని, దుక్కిలో జింక్ సల్ఫేట్ వేసుకొని రైతులు తక్షణమే చిలేటెడ్ జింక్ 2 గ్రా లీటర్ నీటికి చొప్పున పిచికారీ చేసుకోవాలని సూచించారు. వరి సాగు చేసే రైతులందరు తప్పనిసరిగా కాలిబాటలు తీసుకోవాలని సూచించారు. అలాగే ఆకు ముడత, కాండం తొలుచు పురుగు ఆశించిందన్నారు. దీని నివారణకు క్లోరిపైరిఫాస్ 500 మి.లీ. లేదా క్లోరంతో నిలిప్రోల్ 60మి.లీ.లను 200 లీటర్ల నిటిలో కలిపి పిచికారి చేయాలన్నారు. మండల వ్యవసాయాధికారి శ్యామ్ బాబు మాట్లాడుతూ వేరుశనగ పూత దశలో 200 కిలోల జిప్సంను ఏకరాకు వేయడం వలన అధిక దిగుబడి సాధించవచ్చన్నారు. సేంద్రీయ ఎరువులను వాడటం వలన సూక్ష్మ ధాతు లోపాలను నివారించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు ప్రసాద్ నాయక్, గంగయ్య మరియు రైతులు పాల్గొన్నారు.



## మాజీ ఎమ్మెల్యే చింతలను కలిసిన వైసీపీ నాయకులు



**కలికిరి, జనవరి 21, ప్రభాతవార్త:**

పీలేరు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి మంగళవారం కలికిరికి విచ్చేయడంతో జిల్లా వైసీపీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎస్ టిడి హరి, వైసీపీ నాయకులు రత్నశేఖర్‌రెడ్డి, కలికిరి మండలం వైసీపీ కన్వీనర్ చింతల రమేష్‌కుమార్‌రెడ్డి, మహేంద్రరెడ్డి, పలువురు వైసీపీ నాయకులు మాజీ ఎమ్మెల్యేని కలిసి దుశ్శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో పార్టీ ప్రతిష్టకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## చైతన్య సంస్థచే కార్మికులకు దుప్పట్లు పంపిణీ




**మదనపల్లె, జనవరి 21 ప్రభాతవార్త :**

పారిశుద్ధ్య కార్మికులకు చైతన్య స్వచ్ఛంద సేవాసంస్థచే మంగళవారం దుప్పట్లు పంపిణీ చేశారు. పారిశుద్ధ్య కార్మికులు చలిలోనూ తమమృతికి కట్టుబడి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతున్నట్లు సంస్థ జనరల్ సెక్రటరీ కవితారాణి, కోశాధికారి గిరిజమ్మలు తెలిపారు. అనంతరం వారు దేవతానగర్‌లో నాలునగవ నెంబర్ రోడ్డులో పనిచేస్తున్న పారిశుద్ధ్యకార్మికులకు దుప్పట్లు, కుల్లాయిలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో చైతన్య సంస్థ సెక్రటరీ, సిబ్బంది పాల్గొన్నారు.

## పాడిరైతులు సద్వినియోగం చేసుకోవాలి

**కురబలకోట, జనవరి 21 ప్రభాతవార్త :**



పశువైద్య శిబిరాలను పాడిరైతులు సద్వినియోగం చేసుకోవాలని కురబలకోట పశువైద్యాధికారి నవీన్ కోరారు. మంగళవారం మట్లివారిపల్లె, తుమ్మచెట్లపల్లిలో నిర్వహించిన ఈ శిబిరంలో నత్తల నివారణకు 126, పిరుదులకు 152, దూడల నత్తల నివారణకు 36, గర్భకోశ వ్యాధులకు 12 పశువులకు చికిత్సలు చేసి మందులు వేసినట్లు ఆయన తెలిపారు. ఎనుములవారిపల్లె, ఎర్రబల్లి గ్రామాల్లో నిర్వహించిన శిబిరంలో 238ఆవులకు పిరుదుల నివారణకు పిచకారిని 198 ఆవులకు నత్తల నివారణకు మందులను తాపించామని, దూడల నత్తల నివారణకు 72లకు మందులు ఇచ్చామని ఆయన తెలిపారు. ఈనెలాఖరు వరకు మండలంలో పశువైద్య శిబిరాలను నిర్వహించడం జరుగుతోందని ఆయన తెలిపారు. ఈ శిబిరాల్లో వైద్యులు సౌజన్య, నవ్యశ్రీ, సిబ్బంది గణేష్, కార్తికేయ, అమరలు తదితరులు పాల్గొన్నారు.

## తవళం శివాలయం ఆదాయం రూ.లక్ష

**నిమ్మనపల్లె, జనవరి 20 ప్రభాతవార్త :**


మండలంలోని తవళం అటవీప్రాంతంలో గల శివాలయం హుండి ఆదాయం 2024 సెప్టెంబర్ నుంచి 2025జనవరి వరకు హుండీచే వచ్చిన ఆదాయం రూ.104776లు లభించినట్లు దేవాలయ నిత్య అన్నదాన కమిటీ ఛైర్మెన్, ప్రస్తుత తాత్కాలిక దేవాలయ ఛైర్మెన్, మాజీ ఎంపిపి మేస రామక్రిష్ణలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మదనపల్లె డివిజన్ దేవాదాయశాఖ తనిఖీ అధికారి శశికుమార్, ఆలయ ఈఓ మంజుల. సర్పంచ్ రెడ్డప్ప, మాజీ సర్పంచ్ రాజన్న తదితరులు పాల్గొన్నారు.

## చిల్డ్రన్‌హోమ్‌కు బాధిత చిన్నారులు

**నిమ్మనపల్లె, జనవరి 20 ప్రభాతవార్త :**

మండలంలోని వెంకజివారిపల్లె దాసరపేటలో కీచక తండ్రి చేతిలో హత్యాచారానికి గురైన బాధిత చిన్నారులను మదనపల్లె చిల్డ్రన్స్ హోమ్‌కు తరలించినట్లు ఐసిడిఎస్ సిడిపిఓ సుజాత తెలిపారు. నిమ్మనపల్లె మండలం వెంకోజిగారిపల్లెకు చెందిన బోయకొండ తన ముగ్గురు పిల్లలపై అఘాయిత్యానికి పాల్పడడంతో అతని భార్య చిట్టెమ్మ ఫిర్యాదు మేరకు పోక్స్ చట్టం కింద కేసు నమోదుచేసి రిమాండ్‌కు తరలించడం జరిగింది. దీంతో చిన్నారులను చిల్డ్రన్స్ హోంకు తరలించారు.

## దివ్యాంగ పింఛన్లు తనిఖీలు



**నిమ్మనపల్లె, జనవరి 20 ప్రభాతవార్త :**

దివ్యాంగులకు ప్రభుత్వం నియమించిన ప్రత్యేక వైద్యాధికారికులు కడప జిజిహెచ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ నాగేశ్వర్‌రెడ్డి, రాయచోటి సిహెచ్ జీఎం.ఏహెచ్ రామరాజులు నిమ్మనపల్లె మండలంలోని తవళం, నిమ్మనపల్లె గ్రామ పంచాయితీలో మంగళవారం ఇంటివద్దనే దివ్యాంగులను పరీక్షలు జరిపారు. వీరు సంబంధిత ఉన్నతాధికారులకు నివేధికలు పంపుతామన్నారు. ఈకార్యక్రమంలో ఆయా గ్రామ కార్యదర్శులు వెంకటరమణారెడ్డి, గాయత్రిలు పాల్గొన్నారు. తనిఖీల భాగంలో పింఛన్లు పొందుతున్నవారిలో గుబులు మొదలైంది.

## 48 మందు బాటిల్స్ సీజ్ మహిళ అరెస్టు

**కలకడ జనవరి 21 ప్రభాతవార్త ః**

48 మందు బాటిల్స్ ను సీజ్ చేసి మహిళలను అరెస్టు చేసినట్లు ఎస్సై రామాంజనేయులు తెలిపారు.స్థానిక ఎస్సై ఇచ్చిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని కోన పంచాయితీ కోనకు చెందిన ప్రమీల అనే మహిళ బెల్ట్ షాపు నిర్వహిస్తూ 48 మందు సీసాలను పట్టుకుని వాటిని సీజ్ చేసి ప్రమీలను అరెస్ట్ చేసినట్లు ఎస్సై తెలిపారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మండలములో ఎక్కడ గాని బెల్ట్ షాపులు నిర్వహిస్తే కేసులు నమోదు చేసి జైలుకు పంపడం జరుగుతుందని హెచ్చరించారు.బెల్ట్ షాపులు నిర్వహించేందుకు సహకరించిన వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని ఆయన హెచ్చరించారు. ఈ దాడులలో ఎస్ఐతో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## వేలాది మంది తెలుగోళ్ళు కలిసి వీరోచిత పోరాటాలు

**కమలాపురం జనవరి 21 ప్రభాత వార్త**

ఉత్తరాంధ్రకేగాక యావత్తు ఆంధ్ర రాష్టానికి మణిహారం విశాఖ కర్మాగారం వేలాది మంది తెలుగోళ్ళు కలిసి వీరోచిత పోరాటాలు, త్యాగాలు చేసి సాధించుకున్న సంస్థ విశాఖ స్టీల్ ప్లాంట్ పునర్జీవింపజేయడానికి ఎన్డీయే ప్రభుత్వం అన్ని విధాలా సహకారం అందిస్తుందనీ జిల్లా మైనారిటీ అధ్యక్షులు ఖాదర్ బాషా అన్నారు, తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో జిల్లా టిడిపి మైనారిటీ అధ్యక్షుడు షేక్ ఖాదర్బాషా మాట్లాడుతూ విశాఖ ఉక్కు పరిశ్రమపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు, ఈ కార్యక్రములో మండల అధ్యక్షులు శిరిగిరెడ్డి రాఘవరెడ్డి, హాస్పిటల్ మాజీ చైర్మన్ జంపాల నరసింహారెడ్డి, గంగవరం ప్రసాదరెడ్డి, కృష్ణారెడ్డి, మండల రైతు అధ్యక్షులు రవీంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చింతా రుక్మాంగద రావుకు "జ్యోతిష్య సామ్రాట్" బిరుదు ప్రధానం




**పీలేరు, జనవరి 21 ప్రభాతవార్త ః**

చిత్తూరు జిల్లా, పెనుమూరు మండలం, పెనుమూరు గ్రామానికి చెందిన చింతా రుక్మాంగద రావుకు "జ్యోతిష్య సామ్రాట్" బిరుదును, పీలేరుకు చెందిన అంతర్జాతీయ బహుభాషా నాటక, సినీ రంగ కళాకారుడు ఖాదర్ బాష షేక్‌కు 2025 సంవత్సరానికి గాను "నేతాజీ సుభాష్ చంద్రబోస్ నేషనల్ ఐకాన్ అవార్డు"ను ప్రధానం చేశారు. అభిలాష హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ పంచమ వార్షికోత్సవం, సావిత్రిబాయి పూలే 194వ జయంతిలు పురస్కరించుకుని సోమవారం హైదరాబాదు రవీంద్ర భారతి ప్రధాన రంగ వేదికపై ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని వివిధ రంగాల్లో నిష్ణాతులై, సమాజానికి ఉపయోగపడుతున్న 60 మంది ప్రముఖులను సంస్థ గుర్తించి, వారు చేస్తూన్న సేవా రంగాలను అనుసరించి, వేర్వేరు పురస్కారాలతో వీరిని సత్కరించుకుంది. అదేవిధంగా ఉమ్మడి చిత్తూరు జిల్లా, పీలేరు మండలం, రేగళ్ళు గ్రామానికి చెందిన సామాజిక సేవా కార్యకర్త వై. షామీర్ కు భారతదేశ మొదటి ముస్లీం మహిళా ఉపాధ్యాయిని, "షేక్ ఫాతిమా జాతీయ ఐకాన్ అవార్డు", తిరుపతి జిల్లా, తిరుపతికి చెందిన డాక్టర్ సోము ఉమాపతికి గేయ రచయిత వేటూరి సుందరామూర్తి జాతీయ ఐకాన్ అవార్డు లను ప్రధానం చేశారు. ఈ కార్యక్రఈమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి డాక్టర్ వి. శ్రీనివాస్ గౌడ్, అతిథులుగా ప్రముఖ న్యూమరాలజీ, ఆస్ట్రాలజిస్ట్ దైవజ్ఞ శర్మ, డాక్టర్ రఘు అరక పూడి, న్యాయవాది జి. రవి ప్రకాష్, సినిమా, టీవీ కళాకారిణి జ్యోతి స్వరూప్, ఖిమాఖి అసోసియేషన్ ఈసి సభ్యులు మాణిక్ రావు, లీగల్ అడ్వైజర్ జ్యోతి, సినీ దర్శకులు గుర్రపు విజయ్ కుమార్, తెలంగాణ ఉద్యమకారిణి సాజిదా సికిందర్, అభిలాష హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు డాక్టర్ ఎస్. సరోజనమ్మ చేతుల మీదుగా పురస్కారాల ప్రధానం చేస్తూ, జ్ఞాపిక, ధృవపత్రం, శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వ్యాఖ్యాత రజ్నీలీజు, సామాజిక సేవా కార్యకర్తలు, కళాకారులు, విద్య, వైద్య రంగాల ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ అమలు కోరుతూ వినతిపత్రం

**పీలేరు, జనవరి 21 ప్రభాతవార్త ః**



షెడ్యూల్ కులాల వర్గీకరణ అమలు చేయాలని కోరుతూ ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ పీలేరు నియోజకవర్గ నాయకులు వన్ మ్యాన్ కమిషన్‌కు వినతిపత్రం సమర్పించారు. రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ చేసే కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వన్‌మాన్ కమిషన్ చైర్మన్‌గా విశ్రాంత ఐఏఎస్ అధికారి రాజీవ్ రంజన్ మిశ్రాని నియమించడం జరిగిందన్నారు. ఈ కమిషన్ 21వ తేదీ ఉమ్మడి చిత్తూరు జిల్లా కలెక్టర్ కార్యాలయం చేరుకున్న సందర్భంగా మంగళవారం పీలేరు నియోజకవర్గం నుండి ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నియోజకవర్గ ఇన్చార్జి గండికోట వెంకటేష్, కో ఇన్చార్జిలు ముల్లంగి రెడ్డప్ప, అమరాల వెంకటరమణ ఆధ్వర్యంలో పీలేరు నియోజకవర్గంలోని ఆరు మండలాల నుండి ఎంఆర్పిఎస్, ఎం ఎస్ పి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని కమిషన్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా మహా జననేత మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో షెడ్యూల్ కులాల వర్గీకరణ కోసం మెగా ఫ్యాన్స్ అలుపెరగని ఉద్యమాలు చేసిన ఫలితంగానే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం ఏక్ సభ కమిషన్ నియమించడం చాలా గర్వించదగ్గ విషయమని చెప్పారు. ఈ కమిషన్ హ్యాపీ వర్రీకరణకు అనుకూలంగా మా వినతి మేరకు ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలని, వీలైనంత త్వరగా వర్గీకరణ చేయాలని చేస్తారని ఆశిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్పిఎస్ సీనియర్ నాయకులు ముస్తూరు విశ్వనాథ, ఎంఆర్ పిఎస్ మండలం ఇన్చార్జ్ చరణ్, గంత బాలకృష్ణ, గురు ప్రసాద్, రాము, యువ నాయకులు గండికోట రెడ్డి కుమార్, నరసింహ, అన్నవరం, భాస్కర, నాగరాజ, రాజశేఖర్, రవిశ్వరయ్య, ముత్యాలు, కృష్ణయ్య, ప్రసాద్, రెడ్డప్ప, రెడ్డి ఆంజనేయులు, రాము, గంగాధర, నందు, కృష్ణ, యశస్విని, సరోజ, ఎం.ఎస్.పి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భూతగాద విషయంలో ఘర్షణ

**లక్కిరెడ్డిపల్లె ;జనవరి 21, ప్రభాతవార్త**

లక్కిరెడ్డిపల్లె తాశిల్దార్ కార్యాలయం ఎదుట భూతగాద విషయంలో మంగళవారం ఘర్షణ చోటుచేసుకుందని ఈ విషయంలో ఇరువురుపై కేసు నమోదు చేస్తున్నట్లు ఎస్ఐ రవీంద్రబాబు తెలిపారు. పోలీల కథతనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి మండలంలోని వ తెనుగు ఉద్దిరేవుల పంచాయతీలోని రెడ్డివారిపల్లెకు చెందిన వారు భూతగాద విషయంలో అదే గ్రామానికి చెందిన వివేకానందరెడ్డి కుటుంభ సభ్యులు, బాబుర్రెడ్డి కుట మంభ సభ్యులు తాశిల్దార్ కార్యాలయం ఎదుట కర్రలతో గొడవపడ్డారు. హుటాహుటి పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ఇరువురుని చెదరకొట్టామని, అయి అంతే భహిరంగ ప్రదేశంలో కార్యాలయం ఎదుట గొడవపడి ప్రజలను ఇబ్బందులకు గురుచేశారు.దీంతో ఇరువురిపై కేసు నమోదు చేస్తున్నట్లు ఆయన తెలిపార ఇరువురు ఎలాంటి పిర్యాదు ఇవ్వడంలేదని అయితే ఇరువురు కర్రలతో గొడవపడి ప్రజలకు ఇబ్బందులు కలిగించినందుకు కేసునమోదు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## కడప జిల్లా బిజెపి అధ్యక్షుడిగా జంగిటి వెంకటసుబ్బారెడ్డి

**కడప కార్పొరేషన్ జనవరి 21 తరువార్త:**



జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం, పార్టీ విస్తరణ, పార్టీ బలోపేతానికి పాటుపడతానని కడప జిల్లా అధ్యక్షుడుగా నూతనంగా ఎన్నికైన జంగిటి వెంకట సుబ్బారెడ్డి అన్నారు. నా ఎన్నికకు సహకరించిన జిల్లా అధ్యక్షుడు శశి భూషణ్ రెడ్డి, ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, బాలకృష్ణ యాదవ్, రాష్ట్ర, జిల్లా నాయకులకు, అభిమానులకు ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి మాట్లాడుతూ నూతన జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైన సుబ్బారెడ్డికి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ మెంబర్ కే శ్రీనివాసుల, శ్రీనాథ్ రెడ్డి, చలపతి, పవన్ కుమార్, సురేంద్ర, శారదమ్మ, జిల్లా, రాష్ట్ర, పతాధికారులు, బిజెపి నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణతో మాలలకు నష్టం

**వాల్మీకిపురం, జనవరి 21 ప్రభాతవార్త ః**

ఎస్సీ వీర్గకరణతో మాలలకు నష్టం జరుగుతుందని తెలుపుతూ మంగళవారం చిత్తూరుకు విచ్చేసిన విశ్రాంత ఐఎఎస్ అధికారి, ఏక సభ్య కమీషన్ రాజీవ్ శుక్లాకు స్థానిక మాలమహానాడు నాయకుల ఆధ్వర్యంలో మాలలు వినతి పత్రం అందించారు అంతకు మునుపు వాల్మీకిపురం నుంచి రెండు బస్సుల్లో మా అమహానాడు నాయకులు దాదాపు వంద మంది పట్టణంలో ర్యాలీ నిర్వహించి తదనంతరం చిత్తూరుకు బయలుదేరి వెళ్లారు ఈ సందర్భంగా వర్గీకరణతో మాలలకు జరిగే నష్టాన్ని రాజీవ్ శుక్లాకు నాయకులు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాల మహానాడు నాయకులు వెంకటస్వామి, సుధాకర్, శ్రీనివాసులు, నాగార్జున, ప్రవీణ్, శ్యాంసుందర్, మార్టిన్, గురుప్రసాద్, కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత

**వేంపల్లి జనవరి 21, ప్రభాతవార్త :**

వేంపల్లి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో లబ్ధిదారులకు మంగళవారం సీఎం రిలీఫ్ ఫండ్ నుండి చెక్కులను మండల కన్వీనర్ ఖీ. రామముని రెడ్డి, ఫైనాన్స్ మాజీ డైరెక్టర్ ఎస్ఎండి షబ్బీర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. చీమలపెంట రాజుకు రూ. 1.63లక్షలు, షేక్ ఫక్రుద్దీన్ కు రూ.46వేలు, అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకుఆర్థికంగా ఎంతో గానో దోహదపడుతుందని కార్పొరేట్ స్థాయిలో నిరుపేదలకు వైద్యం అందుతుందని తెలిపారు. ఎన్డీఏ ప్రభుత్వం పేదల ఆరోగ్యం పట్ల చాలా శ్రద్ధ వహిస్తుందని తెలిపారు. కూటమి ప్రభుత్వం పేదల ప్రభుత్వమని వివరించారు. ఈ కార్యక్రమంలో బాల కృష్ణారెడ్డి, దక్కా రమేష్, శేషగిరి, శివ, ప్రశాంత్, కొండయ్య, బాబా,నాయకులు, రాకేష్, బాబు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హనుమంతునికి ప్రత్యేక పూజలు

**బద్వేలు అర్బన్ ,జనవరి 21 ప్రభాతవార్త :**



పట్టణంలోని సిద్దవటం రోడ్డులో వెలసిన శ్రీ మహాలక్ష్మి గోదాదేవి సహిత శ్రీ వెంకటేశ్వరస్వామి, అభయాంజనేయ స్వామి దేవాలయంలో మంగళవారం ఆలయ పూజారి వీరేశాచార్యులు ఆధ్వర్యంలో ఆంజనేయస్వామికి అభిషేకం, సిందూరం అర్చన, ఆకుపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ప్రత్యేక ఉభయదాతలుగా ఎలిచర్ల నాగేంద్రనాథరెడ్డి, సతీమణి ఉమామహేశ్వరి,బైసాని శివశంకర్‌రెడ్డి, సతీమణి సురేఖ, నాగేంద్ర స్టూడియో మరియు మా డిజిటల్ యజమాని సతీమణిసౌజన్య కుటుంబ సభ్యులకు స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి వస్త్రంతో సత్కరించి ప్రసాదాలను అందజేశారు. కోరిన కోర్కెలు తీర్చే అబయాంజనేయ స్వామి వారిని పలువురు భక్తులు, భక్తి, శ్రద్దలతో స్వామివారిని దర్శించుకుని తమ మొక్కులను తీర్చుకున్నారు. అనంతరం ఆలయనిర్వాహకులు వివి.రమణ పలువురు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ మేనేజర్ రమేణ, పలువురు భక్తులు పాల్గొన్నారు.

## జడ్పీటీసీ తల్లిని పరామర్శించి వైసీపీ అదనపు సమన్వయకర్త



**బద్వేలు అర్బన్, జనవరి 21 ప్రభాతవార్త :**

వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు, జడ్పీటీసీ వంకెల పోలిరెడ్డి తల్లి నారాయణమ్మ గత కొద్దిరోజుల క్రితం కిందపడి కాలికి గాయాలయ్యాయి. ఈ మేరకు చికిత్సకోసం ఆమెను హైదరాబాద్ ఆసుపత్రికి తరలించారు. చికిత్స అనంతరం గొడుగునూరు చేరుకున్న నారాయణమ్మను వైఎస్సార్‌సీపీ అధనపు సమన్వయకర్త విశ్వనాథరెడ్డి మంగళవారం వారి స్వగృహంలో ఆమెను కలిసి పరామర్శించారు. అలాగే ఆరోగ్య స్థితిగతులను తెలుసుకుని వైద్యుల చెప్పిన సూచనలు తప్పక పాటించి త్వరగా పూర్తిస్థాయిలో కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు వంకెల పెద్ద పోలిరెడ్డి, వైసీపీ నియోజకవర్గ యువజన అధ్యక్షులు కామిరెడ్డి సుధాకర్‌రెడ్డి, సర్పంచ్ గోపాల్‌రెడ్డి, రాజారెడ్డి, జయసుబారెడ్డి, మండల వైస ప్రెసిడెంట్ బుట్టి నరసింహారెడ్డి, మా జీ సర్పంచ్ జయసుబ్బారెడ్డి, టీచర్ క్రిష్ణారెడ్డి, రాజుపాలెంమాజీ సర్పం చ్ రమణారెడ్డి, సింగిల్‌విండో మాజీ వైస్ చైర్మన్ రామసుబ్బారెడ్డి , వా టర్‌షెడ్ చైర్మన్ బీరం పెంచలరెడ్డి,వైసీపీ నాయకులు ముదుమాల శివ రామిరెడ్డి, పోలయ్య, చెన్నుపల్లె వెంకటసుబ్బారెడ్డి, కత్తెరపల్లె రఘురా మిరెడ్డి, బాబురెడ్డి, మదుసూధన్‌రెడ్డి, నాగసుబ్బారెడ్డి తోపాటు పలువు రు వైసీపీ

## ఎన్.ఓబాయపల్లె వీఓ-2గా ఓబుళమ్మ

**చాపాడు, జనవరి 21, ప్రభాతవార్త:**



ఎన్.ఓబాయపల్లె వీఓ-2గా ఓబుళమ్మను ఎన్నుకున్నట్లు ఏపీఎం శ్రీధర్ తెలిపారు. మంగళవారం అనంతపురం గ్రామం నందు వెలుగు ఏపీఎం శ్రీధర్ అధ్యక్షతన జిల్లా సమాఖ్య కమిటి సభ్యుల సమావేశం అనంతరం ఎన్నిక నిర్వహించారు. ఇందులో 21 స్వయం సహాయక సంఘాల సభ్యులకు 13స్వయం సహాయక సభ్యులు ఓబుళమ్మకు మద్దతు తెలిపారు. గతంలో పనిచేస్తున్న ఈశ్వరమ్మను తొలగించడంతో ఆమె స్థానంలో వీఓ-2 ఓబుళమ్మను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సీసీలు సురేంద్ర, జీవన్, నాగన్న, సంఘాల సభ్యురాలు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుడి సస్పెన్షన్

**చాపాడు, జనవరి 21, ప్రభాతవార్త:**

మండలంలోని బసిరెడ్డి పల్లెలో ప్రాధమిక పాఠశాలలో పనిచేస్తున్న ప్రతాప్‌రెడ్డి సెకండరీ గ్రేడ్ టీచర్‌ని సస్పెండ్ చేస్తూ జిల్లా విద్యాశాఖాధికారి యూ.మీనాక్షి ఉత్తర్వులు ఇచ్చినట్లు మండల విద్యాశాఖ అధికారులు రవిశంకర్, వంశీకృష్ణలు తెలిపారు. ఉపాధ్యాయుడు ప్రతాప్ రెడ్డి పాఠశాలకు సరిగా హాజరు కాకుండా విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ, రికార్డ్స్ సక్రమంగా నిర్వహించకపోవడం, విధ్యార్థులకు చదువు చెప్పకపోవడం, విధ్యార్థుల పరీక్ష పత్రాలు దిద్దకపోవడం తదితర కారణాల వల్ల సస్పెండ్ చేస్తూ జిల్లా విద్యాశాఖాధికారి ఉత్తర్వులు ఇచ్చినట్లు తెలిపారు.

## ఉచిత పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



**ఖాజీపేట, జనవరి 21, ప్రభాతవార్త:**

ఉచిత పశువైద్య శిబిరాలను సద్వినియోగపరచుకోవాలని మండల పశువైద్య సహాయ సంచాలకులు డాక్టర్ మురళీ మరియు పశు వైద్యాధికారి రామచంద్ర పశుపోషకులను, రైతులను కోరారు. మంగళవారం నాడు ఖాజీపేట పశువైద్య సహాయ సంచాలకులు డాక్టర్ మురళీ ఆధ్వర్యంలో చెన్నముక్క పల్లి, తుడుముల దిన్నె గ్రామాల నందు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. పశు వైద్యాధికారి రామచంద్ర పశు పోషకులకు నూతన యాజమాన్య పద్ధతులను గురించి వివరించారు. రైతులు సకాలంలో తమ పశువులకు టీకాలు వేయించుకోవాలని సూచించారు. గేదెలు, ఆవులు పాలు పిండే ముందుగా పొదుగుని శుభ్రమైన నీటితో కడిగి తద్వారా పొదుపు వాపు వ్యాధి బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అలాగే పశువుల పాకను నిత్యం శుభ్రంగా ఉంచుకోవాలని పశు పోషకులకు సూచించారు. శిబిరంలో పశువైద్య సహాయ సిబ్బంది పాల్గొన్నారు.

## సత్సంగ్‌పొండేషన్, స్వాస్థ్య ఆసుపత్రిచే వైద్యశిబిరం

**మదనపల్లె, జనవరి 21 ప్రభాతవార్త :**

సత్సంగ్ ఫౌండేషన్, స్వాస్థ్య ఆసుపత్రిల సంయుక్తంగా మంగళవారం వైద్యశిబిరం నిర్వహించారు. ఈ వైద్యశిబిరంలో డాక్టర్ ప్రియా కాళహస్తి అమెరికానుంచి విచ్చేసి కిడ్నీ, బీపి, డయాబెటిక్ వంటి దీర్ఘకాలిక వ్యాధుల రోగులకు చికిత్సలు అందించారు. ఈ శిబిరం ఈనెల 24వ తేది వరకు నిర్వహించనున్నట్లు డాక్టర్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్వాస్థ్య ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రభుత్వాస్పత్రిని ప్రైవేట్ పరం కాకుండా కాపాడుకుందాం

మదనపల్లి క్రైమ్ జనవరి 21 ప్రభాతవార్త.

మదనపల్లె ప్రభుత్వ ఆసుపత్రిని ప్రైవేటు పరం చేయాలని కూటమి నాయకులు పన్నుతున్న పన్నాగాలను తిప్పికొట్టి ప్రభుత్వాస్పత్రి ప్రైవేటు పరం కాకుండా రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని సిపిఎం జిల్లా కార్యదర్శి పి శ్రీనివాసులు, సిపిఐ జిల్లా కార్యదర్శి పి.ఎల్.నరసింహులు, కృష్ణప్ప, బిఎస్పీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బందెల గౌతమ్ కుమార్‌లు అన్నారు. మదనపల్లె మెడికల్ కాలేజ్‌ని కార్పొరేట్ సంస్థలకు అప్పగించేందుకు జరుగుతున్న కుట్రలకు నిరసనగా సిపిఎం ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు సామూహిక దీక్షలకు పిలుపు నిచ్చింది. ఇందులో భాగంగా మంగళవారం నుంచి ఆస్పత్రి ముందు టెంట్ వేసి దీక్షలకు పూనుకున్నారు. మొదటిరోజు సామూహిక దీక్షలకు ఐటియుసి, బిఎస్పీ, సిపిఐ, వీసీకే, బాస్, బహుజన సేన, సిఐటియు, పెన్షనర్స్ అసోసియేషన్, ఎఐటియుసి సంఘాలు మద్దతిస్తూ ఆ పార్టీల నాయకులు దీక్షలో పాల్గొని మదనపల్లె ప్రభుత్వ ఆసుపత్రి, మెడికల్ కాలేజ్‌ను ప్రభుత్వమే నిర్వహించాలంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వందేళ్లుగా ఎంతో మంది పేదలకు వైద్యాన్ని ఉచితంగా అందించిన మదనపల్లె ప్రభుత్వ ఆసుపత్రి నేడు దయనీయ స్థితికి చేరుకోవడంలో కూటమి పెద్దల కుట్ర దాగుందన్నారు. కూటమి పెద్దలు ప్రభుత్వ సంస్థలను నిర్వీర్యం చేసి కార్పొరేటర్ కట్టబెట్టి పేదల పొట్ట కొట్టేలా చూస్తున్నారన్నారు. అందులో భాగంగానే మదనపల్లె మెడికల్ కాలేజీ రద్దు అవ్వడం జరిగిందన్నారు. మదనపల్లె ప్రభుత్వాసుపత్రి ఏరియా ఆసుపత్రిగా, జిల్లా ఆసుపత్రిగా అప్డేట్ అవ్వడం, ఆ తర్వాత సర్వజన బోధనాస్పత్రిగా రూపుదిద్దుకోవడంతో ప్రజలందరూ హర్షించారన్నారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రభుత్వ మెడికల్ కాలేజ్‌ని రద్దుచేసి ఈ ప్రాంత ప్రజల ఆశలపై నీళ్ల చల్లారన్నారు. మెడికల్ కాలేజీ రూపుదిద్దుకొని ఉంటే ఎన్నో రకాల వైద్య సేవలు ఇక్కడే అందుబాటులో ఉండేవన్నరన్నారు. తిరుపతి, బెంగళూరు, చెన్నై వంటి నగరాలకు వెళ్లకుండా పేదలకు ఎన్నో రకాల వైద్య సేవలు అందుబాటులోకి వచ్చే అన్నారు. సిఐటియు నాయకులు హరింద్రనాథ్ శర్మ, ఐటియూసి కన్వీనర్ జి.కృష్ణమూర్తి, బహుజన సేన నాయకులు శ్రీచందు, పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు నర్సింహులు, బాస్ నాయకులు ముత్యాల మోహన్ లు మాట్లాడుతూ ఆసుపత్రిని రాజకీయ కుట్రలో భాగంగా రద్దు చేయడం దురదృష్టకరం, దుర్మార్గమన్నారు. ఇప్పుడు మేలుకోకపోతే నష్టం జరిగిపోయిన తర్వాత ఏమి చేయలేమని కావున మదనపల్లె పట్టణ ప్రజలందరూ ఏకమై, కుల మతాలకతీతంగా, పార్టీలకతీతంగా ఉద్యమించి ప్రభుత్వ మెడికల్ కాలేజీ ఇక్కడే ఉండేటట్లు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ప్రభాకర్‌రెడ్డి, నాగరాజు, రఘునాథ్, సీఐటీయూ నాయకులు రామకృష్ణ, రాజు, బిఎస్పి నాయకులు మిద్దేపల్లి బాలాజి, ఏఐటీయూసీ నాయకులు సాంబశివ, సిపిఐ నాయకులు మురళి, బాస్ నాయకులు రెడ్డిప్రసాద్, గంగాధర్, ప్రజాసంఘాల నాయకులు మునివెంకటప్ప, ఉత్తన్న, ఆంజప్ప తదితరులతో పాటు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.



# జాతీయ రహదారులకు పరిహారం పంపిణీ వేగంగా పూర్తి చేస్తున్నాం

రాయచోటి, జనవరి 21: ప్రభాతవార్త.

జిల్లాలో జాతీయ రహదారులకు సంబంధించి నిర్వాసితులకు భూ పరిహారం పంపిణీ వేగంగా పూర్తి చేస్తున్నట్టు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి విజయానంద్‌కు వివరించారు. మంగళవారం విజయవాడ సచివాలయం నుంచి రాష్ట్రంలో జాతీయ రహదారుల భూసేకరణ, అటవీ భూముల కేటాయింపు మరియు కోర్టు కేసుల అంశంలో జిల్లాల వారీగా కలెక్టర్లతో రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు రాయచోటి కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో జాతీయ రహదారుల ప్రగతిని సీఎస్ కు కలెక్టర్ వివరించారు. ఎన్.హెచ్ 440 రాయచోటి నుండి వేంపల్లి వరకు చేపట్టిన రహదారికి సంబంధించి 95 శాతం భూసేకరణ పూర్తి చేశామని, ఇందులో భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం కింద రూ.11 కోట్లకు భూమిరాశి పోర్టల్‌లో నమోదు చేసామన్నారు. త్వరలోనే ఆయా రైతుల ఖాతాల్లో నష్టపరిహారం జమ కావడం జరుగుతుందని చెప్పారు. ఎన్ హెచ్ 716 కడప రేణిగుంట నాలుగు వరసల రహదారి విస్తరణలో భాగంగా జిల్లాలో వెళ్తున్న జాతీయ రహదారికి సంబంధించి దాదాపు 80 భూసేకరణ పూర్తి చేయడం జరిగిందన్నారు. అలాగే ఎన్‌హెచ్ 71 మదనపల్లి పీలేరు సెక్షన్ నాలుగు వరసల రహదారికి సంబంధించి కూడా 90 శాతం భూ సేకరణ పూర్తి చేసినట్లు తెలిపారు. పూర్తి చేసిన భూసేకరణకు పరిహారం కూడా సంబంధిత రైతులకు చెల్లింపులు జరిగినట్లు తెలిపారు. ఆయా ప్రాజెక్టులలో ఇంకను మిగులు ఉన్న భూసేకరణకు చర్యలు వేగవంతం చేశామన్నారు. పరిహారం చెల్లింపుకు సంబంధించి సంబంధిత రైతులు సరైన ధ్రువీకరణ పత్రాలు సమర్పించిన వెంటనే వారికి కూడా పరిహారం చెల్లింపు చేయడం జరుగుతుందని కలెక్టర్ వివరించారు. రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలు మేరకు నిర్దేశిత కాల పరిమితిలో ఇంకను పెండింగ్ ఉన్న భూసేకరణ మరియు నష్టపరిహారం చెల్లింపు అంశాలను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్‌కు సిఎస్ సూచించారు. ఈ సమావేశంలో కలెక్టరేట్ సూపరింటెండెంట్లు పాల్గొన్నారు.



## కిడ్నీ వ్యాధితో విద్యార్థి మృతి

సిద్ధవటం, జనవరి 21, ప్రభాతవార్త:



మండలంలోని మాధవరం-1, రామకృష్ణాపురం గ్రామంలో నివాసమున్న శివశంకర్ రాజు, రామతులసి దంపతుల కుమారుడు మహేంద్రవర్మ(7) స్థానిక ప్రభుత్వ పాఠశాలలో 1వ తరగతి చదువుతున్నాడు. గత 2 సంవత్సరాలుగా కిడ్నీ వ్యాధితో అవస్థలు పడుతున్నాడు. తల్లిదండ్రులు మెరుగైన వైద్య సేవల కోసం రూ.10లక్షలు అప్పులు చేసి వైద్యులకు చూపించినా నిరాశే మిగిలింది. శనివారం శరీరం వాపులు రావడంతో చెన్నై ప్రైవేటు వైద్యశాలకు వెళ్లామని వైద్యులు చికిత్స అందించినా నిరాశే మిగిలింది. వైద్య ఖర్చులు నిమిత్తం మితిమీరి అప్పులు కావడంతో అప్పులు తీర్చడానికి నా భర్త గత ఏడాది గల్ఫ్ దేశాలకు వెళ్లాడని మా కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని ఆమె తెలిపారు. కిడ్నీ వ్యాధితో మృతి చెందిన మహేంద్ర కుటుంబానికి తక్షణమే దహన సంస్కారాలకు ఉమ్మడి కడప జిల్లా జనసేన పార్టీ నాయకులు అతికారి కృష్ణ రూ.10వేలు ఆర్థిక సాయం ప్రకటించి కూటమి నేతల చేత వారి కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో గంజి సుబ్బరాయుడు, అవ్వారు రవికుమార్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల భూ సర్వేపై విచారణ జరపండి

సిద్ధవటం, జనవరి 21, ప్రభాతవార్త:



రైతుల భూ సర్వేపై విచారణ జరిపించాలని మంగళవారం విజయవాడ ఏపీ సచివాలయంలో రాష్ట్ర రెవెన్యూ స్టాంపు, అండ్ రిజిస్ట్రేషన్ శాఖామంత్రి అనగాని సత్యప్రసాద్‌కు వినతిపత్రం సమర్పించి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఏపీ పంచాయతీరాజ్ చాంబర్, రాష్ట్ర కమిటీ ఆర్గనైజర్ సెక్రటరీ కుప్పాల వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో సిద్దవటం మండలంలో శాఖరాజుపల్లి మూలపల్లి జంగాలపల్లి తదితర గ్రామాల్లో జరిగిన రైతుల భూముల రీ సర్వే జరిగిన గ్రామాల్లో భూ అక్రమాలపై విచారణ జరిపి రైతులకు న్యాయం జరిగే విధంగా రీ సర్వే నిర్వహించాలని రాష్ట్ర మంత్రికి వినతిపత్రం సమర్పించామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి బాలిశెట్టి హరిప్రసాద్, పుత్తా రాజు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరికి పరిహారం చెల్లిస్తాం



పీలేరు, జనవరి 21 ప్రభాతవార్తః

స్థానిక చిత్తూరు, మదనపల్లె మార్గాల్లో నిర్మిస్తున్న రైల్వే వంతెనకు భూములు, పక్కా భవనాలు కోల్పోయిన బాధితులు ప్రతి ఒక్కరికి నష్టపరిహారం చెల్లిస్తామని రాయచోటి ఆర్డీవో శ్రీనివాస్ అన్నారు. మంగళవారం ఆర్డీవోతో పాటు, తహశీల్దారు భీమేశ్వరరావు, డిప్యూటీ తహశీల్దారు రెడ్డెప్పరెడ్డి, సర్వేయర్ కిరణ్మయితో కలిసి చిత్తూరు, మదనపల్లె మార్గాలలో వంతెన నిర్మించే ప్రాంతాలను పరిశీలించారు. చిత్తూరుమార్గంలో బాధితులు తమకు మార్కెట్ ధర ప్రకారం పరిహారం చెల్లించాలని ఆర్డీవోను కోరారు. దానిపై ప్రజలతో ఆర్డీవో మాట్లాడుతూ ప్రస్తుతం మంజూరు చేసిన పరిహారం తీసుకుని అదనపు పరిహారం కోసం మీఅర్జీలను జిల్లా అధికారులకు పంపితే పరిశీలిస్తారని సూచించారు. మదనపల్లె మార్గంలో వంతెన నిర్మాణం కోసం రోడ్డుకు ఇరువైపుల సేకరిస్తున్న భూములను కూడా ఆయన పరిశీలించారు. అర్హులను గుర్తించి పరిహారం ఇస్తామని, వంతెన పనులను మాత్రం సజావుగా జరగాలని చెప్పారు.

## ఎంపీ అవినాష్‌రెడ్డిని కలిసిన నాయకులు

బద్వేలు అర్బన్ ,జనవరి 21 ప్రభాతవార్త :



ఎంపీ అవినాష్‌రెడ్డిని పులివెందుల లోని ఆయన స్వగృహంలో మంగళవారం స్వచ్ఛఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ గాజులపల్లె కేశవరెడ్డి, సత్యాటౌన్‌షిప్ సముద్రాల సుబ్బారావు(గురు),ఆవులేటి శేఖర్ లు మర్యాదపూర్వకంగా కలిసి ఫోటో ఫ్రేమ్‌ను అందజేసి శాలువాతో సత్కరించి అనంతరం ఆర్యవైశ్యవైసీపీ నాయకులు సముద్రాల సుబ్బారావు కుమార్తె డాక్టర్ పవిత్ర వివాహ మహోత్సవ ఆహ్వాన పత్రికను ఎంపీఅవినాష్‌రెడ్డి కి అందజేశారు. అనంతరం నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లివాటిపై చర్చించారు.

## మొండి బకాయి దారులకు రెడ్ నోటీసులు



బద్వేల్ అర్బన్, జనవరి 21, ప్రభాతవార్త

మున్సిపాలిటీ పరిధిలోని పన్నులు సక్రమంగా చెల్లించని పలువురికి మంగళవారం మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి రెడ్ నోటీసులు జారీ చేశారు. వివిధ ఏరియాలలో పన్ను వసూలు కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ పన్ను బకాయిదారులందరు కూడా అన్నీ రకాల సకాలంలో తప్పక చెల్లించి పురపాలక సంఘం అభివృద్ధికి సహకరించాలని, అక్రమ కుళాయికనెక్షన్లు తప్పకుండా రెగ్యులర్ చేయించుకోవాలన్నారు. అన్ని సచివాలయాలలో పన్నుల వసూళ్ల కొరకు కౌంటర్లు ఏర్పాటు చేయడము జరిగిందనీ కావున పన్నులు చెల్లించాలని సూచించారు. అంతే కాకుండా ఆన్లైన్ మరియు ఫోన్ పే ద్వారా కూడా చెల్లించవచ్చనీ తదితర సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ రెవిన్యూ అధికారి రఘునాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



వాల్మీకిపురం, జనవరి 21 ప్రభాతవార్త ః

ఉపాధి హామీ పథకం అనుసంధానంతో పశుగ్రాసాల సాగును చేపట్టి పాడి రైతులు లబ్ధిపొందాలని పశు సంవర్ధక శాఖ ప్రాంతీయ సహాయ సంచాలకులు డాక్టర్ నీరజ అన్నారు. మంగళవారం మండలంలోని గొల్లపల్లెలో ఉచిత పశు వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాడి ఆవులు, మేకలు, గొర్రెలు తదితర జీవాలకు నట్టల నివారణ మందులను ఉచితంగా పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన పాడి రైతుల సమావేశాన్ని ఉద్దేశించి డాక్టర్ నీరజ మాట్లాడుతూ ప్రభుత్వం పాడిరైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రతి గ్రామంలో ఉచిత పశువైద్య శిబిరాలను నిర్వహిస్తోందన్నారు. తదుపరి పశువుల్లో వ్యాధి నిరోధక శక్తిని పెంపొందిస్తేనే అధిక పాల దిగుబడులు సాధ్యమోతాయని రైతులకు అవగాహన కల్పించారు వైద్య శిబిరాల్లో మూగ జీవాలకు ఉచితంగా వైద్య సేవలతో పాటు మందులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు ఈ అవకాశాన్ని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారులు చరిత, వైద్య సిబ్బంది రామ్మోహన్, బాబాజాన్, శివశంకర్, రెడ్డివరప్రసాద్, సురేంద్ర, శ్రీనివాసులు, పాడి రైతులు పాల్గొన్నారు.

## నిబంధనలు పాటించని డ్రైవర్లపై కఠిన చర్యలు.. ఆర్టీవో మురళీధర్

ప్రొద్దుటూరు రూరల్ జనవరి 21 ప్రభాతవార్తః

రవాణా శాఖ నిబంధనలకు అనుగుణంగా వాహనదారులు వాహనాలు నడపాలని ఆర్టీవో మురళీధర్ అన్నారు. 36వ రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా మంగళవారం స్థానిక ఆర్టీవో కార్యాలయంలో వాహనదారులకు ప్రజలకు అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్టీవో మురళీధర్ మాట్లాడుతూ రహదారులపై వాహనాన్ని నడిపేటప్పుడు మోటారు వాహనాల చట్టంలోని రహదారి నిబంధనలను కచ్చితంగా పాటించాలని, అలా పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకోబడునని హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, తేలికపాటి వాహనదారులు తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు రవీంద్ర నాయక్, నారాయణ నాయక్, శ్రీనివాసులు రెడ్డి, హేమంతులతోపాటు డ్రైవింగ్ లైసెన్సుల కొరకు వచ్చిన అభ్యర్థులు, ఆటో డ్రైవర్లు ప్రజలు పాల్గొన్నారు.



## ప్రతి రైతు పంట నమోదు
## ఈకేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలి



జమ్మలమడుగు, జనవరి 21, ప్రభాతవార్త:

ముద్దనూరు మండలంలోని కె.తిమ్మాపురం గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించినట్లు మండల వ్యవసాయాధికారి మారెడ్డి వెంకట కృష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ముందుగా రైతులతో కలిసి సభ ఏర్పాటు చేసి పంట నమోదు తీరు, ఈకేవైసీ, పంట సాగు వివరాలు, పలు పంటల పంట కోతల గురించి రైతులతో అడిగి తెలుసుకున్నట్లు తెలిపారు. పంట నమోదు చేసుకున్న ప్రతి రైతు తప్పనిసరిగా ఈకేవైసీ పూర్తి చేయించుకోవాలన్నారు. వ్యవసాయ భూమి కలిగి ఉండి పంటలు సాగు చేసే ప్రతి రైతు తమ ఆధార్‌కార్డు ఏ విధంగా కలిగి ఉన్నారో అదే విధంగా ప్రభుత్వం నుంచి వ్యవసాయ శాఖ ద్వారా అమలు చేసే ప్రతి పథకం పొందాలంటే అగ్రి స్టాక్ యాప్‌లో ఫార్మర్ రిజిస్ట్రీ చేయించుకోవాలన్నారు. ఇందుకు తమ పొలం వివరాలు, ఆధార్ వివరాలు తీసుకొని రైతు సేవా కేంద్ర సిబ్బందిని సంప్రదించాలన్నారు. పంట కోత దశలో ఎంపిక చేసిన పంటల్లో ఎంపిక చేసిన పొలాలట్లో పంట కోత ప్రయోగాలు నిర్వహించి దిగుబడులను అంచనా వేసి ఉన్నతాధికారులకు నివేదికలు పంపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్‌కే సిబ్బంది ఎం.జ్యోతి, గ్రామ కూటమి నాయకులు బి.మునిరెడ్డి, బి.ప్రసాద్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, సుబ్బారెడ్డి, కేశవరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## నట్టల నివారణతో జీవాల్లో ఎదుగుదల



గాలివీడు, జనవరి 21(ప్రభాతవార్త):

నట్టల నివారణతో జీవాల్లో ఎదుగుదలతో పాటు నట్టల నివారణ మందులు తప్పనిసరిగా తాపించాలని జీవాల్లో నట్టల నివారణకు పశుసంవర్ధక శాఖ ప్రతి ఏడాది ఉచితంగా నట్టల నివారణ మందులు పంపిణీ చేస్తున్నదని మండల పశువైద్యశాఖ అధికారి భాస్కర్ తెలిపారు. ఇందులో భాగంగా మంగళవారం గోరాన్‌చెరువు గ్రామ పంచాయతీ వడిసలవంక, నూలివీడుగ్రామం చీమలచెరువుపల్లిలలో పశువైద్య ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పశువైద్యాధికారి మాట్లాడుతూ ప్రత్యేక శిబిరంలో గొర్రెలు, మేకలు, దూడలకు నట్టల నివారణ మందులు తాపడం జరిగిందని, అలాగే ఆవులకు ఎద సూదులు, సూటి పరీక్షలు, గర్భకోశ వ్యాధులకు చికిత్సలు చేయడం జరిగిందని తెలియజేశారు. ఈ అవకాశాన్ని జీవాల పెంపకందారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. జీవాల్లో నట్టల నివారణతో జీవాలకు అందించిన పోషకాలు సరియైన ఎదుగుదలకు ఉపయోగపడి ఆరోగ్యంగా, బలంగా చురుగ్గా ఉంటాయని, అధిక మాంసం ఉత్పత్తి అవుతుందన్నారు. వ్యాధి నిరోధకశక్తి పెరిగి ఇతర వ్యాధులు సంక్రమించే అవకాశాలు తగ్గడంతో పాటు పునరుత్పత్తి శక్తి పెరుగుతుందని, జీవాలు త్వరగా ఎదకు వచ్చి పొర్లుతాయని, చూడి కట్టడం పెరుగుతుందన్నారు. ఈతల మధ్య కాలం తగ్గుతుందని మంద వేగంగా వృద్ధి చెందుతుందన్నారు. చూడి ఉన్న జీవాలకు నట్టలను నివారించడం వల్ల గొర్రెపిల్లలు ఆరోగ్యంగా అధిక బరువుతో పుడతాయని పశువైద్యాధికారి డాక్టర్ భాస్కర్ అన్నారు. ఈ కార్యక్రమంలో నూలివీడు పశువైద్యాధికారి డాక్టర్ ప్రసాద్, అన్ని గ్రామాల పశువైద్య సహాయకులు, సిబ్బంది, రైతులు, గొర్రెల కాపరులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి రెండు రోజులకొకసారి నీటి సరఫరా

ప్రొద్దుటూరు, జనవరి 21, ప్రభాతవార్త

నేటి నుంచి 25వ తేదీ వరకు పట్టణంలో రెండు రోజులకొకసారి నీటి సరఫరా వుంటుందని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అమృత్ పథకం క్రింద పబ్లిక్ హెల్త్ డిపార్ట్మెంట్ ఆధర్వములో మేజర్స్ మేఘా ఇంజనీరింగ్ వర్క్స్ వారు ఏర్పాటు చేసిన 900ఎంఎం దయా పంపింగ్ లైన్ జమ్మలమడుగు రోడ్ నందలి ధర్మాపురం గ్రామ పొలాల వద్ద ఎక్కువగా లీకు వస్తున్న నేపథ్యంలో, లీకేజీ అరికట్టుటకు పంపింగ్ నిలిపివేస్తున్నామని, కావున నేటి నుండి లీకేజీ అరికట్టే పనులు నిర్వహిస్తున్న నేపథ్యంలో 25వ తేదీ వరకు పట్టణంలోని అన్ని ప్రాంతాల ప్రజలకు నీటిసరఫరా రోజు మార్చి రోజు అనగా రెండు రోజులకు ఒకసారి నీటి సరఫరా జరుగుతుందని వివరించారు. ప్రజలు నీటిని పొదుపుగా వాడుకొని సహకరించాలని కోరారు.

## అర్టిఫిషియల్ ఇంటలిజన్స్‌పై అవగాహన సదస్సు

కురబలకోట, జనవరి 21 ప్రభాతవార్త :



ఇంజనీరింగ్ విద్యార్థులు అర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ పై అవగాహన పెంచుకోవాలని ముఖ్యఅతిథి ఎం.అశ్వనీకుమార్ తెలిపారు. మంగళవారం మిట్స్ కళాశాలలో స్కిల్‌డెవలప్‌మెంటు సెల్‌వారు ఐబిఎం ఎడ్యునెట్ స్కిల్,బిల్స్ వారి ఆధ్వర్యంలో అర్టిఫిసియల్ ఇంటిలిజెన్స్, ఫీచర్, స్కిల్స్ అనే అంశంపై వర్క్‌షాపును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ మరియు మిషన్ లర్నింగ్స్‌లు పోటీ ప్రపంచంలో ప్రతి విద్యార్థికి ఎంతో అవసరమని వాటిపై అవగాహన పెంచుకోవాలన్నారు. ఏఐలో ఏదైనా విభాగాన్ని ఎంపిక చేసుకొని దానికి సంబంధించిన కోర్సును క్షుణ్ణంగా నేర్చుకోవడం వల్ల విద్యార్థులు వాటిపై ఉద్యోగ అవకాశాలు కలిగే అవకాశం ఉందన్నారు. మారుతున్న టెక్నాలజీని ఎప్పటికప్పుడు అవగాహన పెంచుకోవాలన్నారు. ప్రోగ్రామింగ్ డీప్ లర్నింగ్ అప్లికేషన్ మీద కూడా అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈకార్యక్రమంలో కళాశాల వైస్‌ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథన్, కోఆర్డినేటర్ డాక్టర్ తురయ్‌రాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

## చంద్రబాబు విజనరీతోనే రాష్ట్రానికి మూడు లక్షల కోట్ల నిధులు

### టిడిపి జిల్లా అధ్యక్షుడు జగన్మోహన్ రాజు

రాజంపేట అర్బన్, జనవరి 21 ప్రభాతవార్త

రాష్ట్రంలో అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ఎంతో నమ్మకంతో చంద్రబాబు విజనరీచూసే మూడు లక్షల కోట్ల నిధులు కేటాయించిందని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు చమర్తి జగన్మోహన్ రాజు అన్నారు. ప్రజలకు కావాల్సింది అరాచకం కాదు అభివృద్ధే అని పేర్కొన్నారు. మంగళవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో అరాచక పాలన చూసి ప్రజలు చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వానికి చరిత్రలో నిలిచిపోయేలా అత్యధిక సీట్లు ఇచ్చారని, రాష్ట్ర ప్రజల రుణం చంద్రబాబు తీర్చుకుంటున్నారని అన్నారు. వైసీపీ పాలనలో ప్రజా సంక్షేమాన్ని,రాష్ట్ర అభివృద్ధిని గాలికి వదిలేసి,శాండ్,ల్యాండ్, మద్యం, మట్టి మాఫియా తో వైసీపీ నాయకులు కోట్ల రూపాయలు దోచుకున్నారని రాజు ఆగ్రహం వ్యక్తం చేశారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరు నెలలు గడవకముందే ప్రజా సంక్షేమంతో పాటు రాష్ట్ర అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నారని కొనియాడారు. వైజాగ్ స్టీల్ కు 11500 కోట్లు చంద్రబాబు దూరదృష్టి వల్లే కేంద్రం కేటాయించిందన్నారు. వైసిపి విశాఖ ఫ్యాక్టరీని అమ్మాలనుకుంటే కూటం ప్రభుత్వంనిలబెట్టిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు దగ్గుపాటి సుబ్రమణ్యం నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు గన్నే సుబ్బనరసయ్య నాయుడు, పట్టణ ప్రధాన కార్యదర్శి అబూబకర్, మాజీ రాష్ట్ర డైరెక్టర్ గుల్జార్ భాష, మండల పార్టీ ఉపాధ్యక్షులు సతీష్ రాజు, మైనారిటీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి కరీం, మాజీ మండల అధ్యక్షులు సుబ్రహ్మణ్యం నాయుడు,టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీని మరింత బలోపేతం చేద్దాం



చిన్నమండెం జనవరి 21 ప్రభాతవార్త:

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని కలసి కట్టుగా మరింతగా బలోపేతం చేద్దామని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి కోరారు.ఆయన మంగళవారం మండలంలోని వండాడి గ్రామం కదిరివాండ్ల పల్లెలో గ్రామ వైఎస్ఆర్ సిపి కార్యకర్తలు, నాయకులతో మంగళవారం జెడ్ పి మాజీ వైస్ చైర్మన్ దేవనాథ రెడ్డితో కలసి శ్రీకాంత్‌రెడ్డి మమేకమయ్యారు. కార్యకర్తలు, నాయకులకు ఏకష్టం వచ్చినా తోడుంటామని భరోసానిచ్చారు. పార్టీ బలోపేతంపై శ్రీకాంత్ రెడ్డి, దేవనాథరెడ్డిలు చర్చించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ముసల్ రెడ్డి, సీనియర్ నాయకులు రంగారెడ్డి,మాజీ సింగల్ విండో అధ్యక్షుడు గోవర్ధన్ రెడ్డి, మాజీ డీసీసీబీ డైరెక్టర్ సేత్ వెంకట్రామిరెడ్డి, మండల జెసిఎస్ కన్వీనర్ చుక్కా అంజనప్ప, ప్రభాకర్‌రెడ్డి, రామాంజులు రెడ్డి, బయారెడ్డి, గఫార్, ధనుష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు భారంగా మారిన టమోటా కట్టెలు

గుర్రంకొండ, జనవరి 21, ప్రభాతవార్త



రైతులకు ప్రధాన పంటగా బావిస్తున్న టమోటా పంటకు నాటే కట్టెలకు ధరలు పెరగడంతో భారంగా మారాయి. ఒ కట్టె రూ. 6 నుండీ రూ. 15 వరకూ ధరలు పలుకుతుండేవి. అయితే రాయలసీమలో కర్నాటక కట్టెలు అంటే ఒక పేరు వుంది. అయితే కర్నాటకలో మంచినీటి ఎద్దడి కారణంగా దిగుబడి తగ్గిపోవడంతో వాడకం ఎక్కువ, దిగుబడి తుక్కువ కావడంతో ప్రస్తుతం రూ. 16 నుండీ రూ 35 వరకూ ధరలు పలుకుతున్నాయి. దీంతో రైతులు టమోటా పంట అంటే చాలా వరకూ కూలీలు, ఖర్చులు, మందులు ధరలు విపరీతంగా పెరిగిపోవడంతో ఎకరా సాగు చేయాలంటే సుమారు రెండున్నర లక్షలు పెట్టుబడి పెడితేనే సాగు చేయాల్సిన పరిస్థితి నెలకొంది. టమోటా పంట ఓ జూదంలా మారింది. 10 మందికి లక్షల్లో వస్తే వారిని చూసి వందలు, వేలాది మంది పెట్టుబడులు కూడా రాలేదని రైతులు వాపోతున్నారు. టమోటా పంట జూదంలా మారినందుకు ప్రభుత్వం ఈ టమోటా పంటకు భీమా సౌకర్యం కల్పించాలని రైతులు కోరుతున్నారు.

## కోటకొండ విగ్రహాల తనిఖీ

తంబళ్లపల్లె జనవరి 21 ప్రభాతవార్త ః



తంబళ్లపల్లె మండలం కోటకొండ పంచాయతీ ఏటిగడ్డపల్లెకు సమీపంలోని వ్యవసాయ పొలంలో రెండు దేవత విగ్రహాలు బయటపడిన విషయం పాఠకులకు తెలిసిందే. దీనిపై స్పందించిన తంబళ్లపల్లె తాసిల్దార్ హరిప్రసాద్ మంగళవారం కోటకొండ ఏటిగడ్డ పల్లె సమీపంలో బయటపడిన విగ్రహాలను తనిఖీ చేశారు. ఈ ప్రాంతంలో పురాతన ఆలయ ఆనవాళ్లు ఉన్నాయా అని స్థానిక ప్రజలను అడిగి తెలుసుకున్నారు. స్థానిక ప్రజలు పూర్వం ఆ ప్రాంతంలో ఒక పురాతన ఆలయం ఉండేదని కాలక్రమేనా శిధిలమైపోయి ఉంటుందని మరికొందరు కోటకొండ చెరువు వద్ద గల గంగమ్మ పురాతన ఆలయం ఉండేదని అప్పట్లో కోటకొండ చెరువు తెగి ఆ విగ్రహాలు ఆ నీటి ప్రవాహంలో కొట్టుకొనిపోయి ఏటిగడ్డపల్లె వద్ద మట్టిలోపూడి పోయి ఉంటాయని చెప్పుకుంటున్నారు. ఏది ఏమైనా పురాతన విగ్రహాలు బయటపడడంతో స్థానిక ప్రజలు ఆ విగ్రహాలకు పూజలు నిర్వహిస్తున్నారు. తాసిల్దార్ వెంట కానిస్టేబుల్ రమణ, స్థానిక రెవెన్యూ ఆఫీసర్, వీఆర్‌ఏలు, ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా కనుమ పండుగ వేడుకలు



పీలేరు జనవరి 21 ప్రభాతవార్త ః

మండలంలోని కాకులారం పల్లి పంచాయతీ బందార్లవాళ్ళపల్లె, దొడ్డిపల్లికొండ్రెడ్డిగారి పల్లి గ్రామాలలో మహా సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని మండలంలో ఘనంగా కనుమ పండుగ నిర్వహించారు మంగళవారం గ్రామాలలోని ప్రజలు తమ పశువులకు పూజలు నిర్వహించి చెట్ల కుప్ప వద్దకు తీసుకెళ్లి చిట్లకు తిప్పి అనంతరం నిప్పు పెట్టారు ఎద్దులను బెదిరించారు కాటమరాజు ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ప్రజలు పాల్గొన్నారు.

## హైరిస్క్ గర్భిణీలను గుర్తించాలి



బద్వేలు రూరల్, జనవరి 21, ప్రభాతవార్త

హైరిస్క్ గర్భిణీలను గుర్తించి మాతా శిశు మరణాలను తగ్గించాలని తొట్టిగారిపల్లె వైద్యాధికారి వినయ్‌కుమార్ ఆరోగ్య సిబ్బందికి సూచించారు. మంగళవారం తొట్టిగారిపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరిగిన మాతృత్వాన్ని సురక్షిత కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ వైద్య సిబ్బంది గర్భిణీలకు ఆరోగ్య పరీక్షలు వైద్య సేవలు అందించాలని, అలాగే కష్టతరమైనటువంటి గర్భిణీలను గుర్తించి 102, 108 వాహనము ఉపయోగించుకొని సరైన సమయంలో చికిత్స అందించాల్సిందిగా ఆదేశించారు. అలాగే వారికి వ్యాధి నిరోధక టీకాలపై అవగాహన కల్పించి ఆరోగ్య కార్యకర్తలు ఆయుష్మా ఆరోగ్యంలో గర్భిణీలకు అందుబాటులో ఉంచాలని సూచించారు అనంతరం చింతలచెరువు ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రం సిబ్బంది గీత, కార్యకర్తలు బాలరాణి, రాజమ్మలు గర్భిణీలకు పోషకాహారం కింద పండ్లు, బిస్కెట్లు భోజనం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో పలువురు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## కొండూరులో భూముల రీ సర్వే

పెండ్లిమర్రి, జనవరి 21, ప్రభాతవార్త:

మండలంలోని కొండూరులో భూముల రీ సర్వేని కడప ఆర్డీవో జాన్ ఇర్విన్ పరిశీలించారు. గ్రామ సచివాలయ సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి ప్రసంగించారు. రీ సర్వేని పక్కాగా చేయాలని ఏ రైతుకు ఇబ్బంది లేకుండా చూడాలని సిబ్బందికి సూచనలు, సలహాలు చేశారు. ఏమైనా సమస్యలుంటే తహసీల్దారు దృష్టికి తేవాలని తెలిపారు. డిప్యూటీ తహసీల్దార్ నరసింహులు, ఆర్ఐ శ్రీనివాసులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

